కథ

# వాసంతి

''బావున్నారా వాసంతి?''

బస్టాండ్ వైపు వడివడిగా నడుస్తున్న వాసంతి ఉలిక్కి పడి ఒక్కసారిగా ఆగింది.

చిరపరచితమైన కంఠస్వరం... చాలాకాలం తర్వాత ఇన్నాళ్ళకి... ఇన్నేళ్ళకి... తిరిగి వినిపిస్తున్న ఆ స్వరం... అతనేనా?

అనుమానంగా తల పక్కకి తిప్పి చూసింది. పెరిగిన గడ్డం, చిక్కిన శరీరం, నలిగిన బట్టలు.

అతనెవరో గుర్తుపట్టిన వాసంతికి మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. గుండెల్లో ప్రకంపనలు చెలరేగాయి. విసురుగా మొహం పక్కకి తిప్పుకుని ముందుకు నడిచింది. మనసులో ఎన్నో సందేహాలు. ప్రశ్నలు.

వాసంతి నడక వేగాన్ని పెంచింది.

''నా మీద కోపమా వాసంతి? అయామ్ సారీ... ఏం చేయను... అప్పటి పరిస్థితి అలాంటిది. అందుకని....'' ఇంకా ఏదో చెప్పబో తున్న అతను, ఆమె చూపులు చురుక్కుమని తగలడంతో తడబడుతూ మాటలు ఆపేసాడు.

ఆమె నడక వేగాన్ని మరింత పెంచింది. అతను వదల్లేదు.

''పిల్లలు బావున్నారా వాసంతి?'' ఆమె పక్కన నడుస్తూనే అడిగాడు.

వాసంతి అతని వైపు అసహ్యంగా చూసింది.

''చెప్పవా ప్లీజ్... పిల్లలు ఎలా ఉన్నారు? ఏం చదువుతున్నారు?'' ఆమె మొహంలోకి చూస్తూ అడిగాడు.

''పిల్లల గురించి మాట్లాడే హక్కు, అర్హత నీకు లేవు...'' ఆమె కంఠం కత్తిలా పదునుగా వుంది.

''ప్లీజ్... అంత కఠినంగా మాట్లాడకు.'' ప్రాధేయపడుతూ అన్నాడతను.

ప్రక్కనే ఉన్న బస్టాండులో వున్న కొంత మంది తమ వైపే ఆసక్తిగా చూడటాన్ని గమనించిన వాసంతికి చాలా ఎంబరాసింగ్‌గా అనిపించింది.

''పిల్లల్ని చూడాలని ఉంది వాసంతి. నీతో ఇంటికి రానా?'' జాలిగా అడిగాడతను.

ఆగ్రహమో... ఆవేశమో.. ఆవేదనో... ఏది ముందో... ఏది వెనకో.. అన్నీ కలిసి ఒక్కసారిగా ఉప్పెనలా ఆమెలో ఎగిసిపడ్డాయి.

అది రోడ్డని, నలుగురూ తమనే చూస్తున్నారనే స్పృహతో బలవంతాన తన భావావేశాలని అణచుకుంది. అతన్ని పట్టుకుని ఆ చెంపా, ఈ చెంపా వాయించాలన్న కసి, ఉక్రోషం...

అతని ముందు ఇంకొక్క క్షణం కూడా ఉండబుద్ధికాలేదు వాసంతికి. అటువైపే వస్తున్న ఖాళీ ఆటోను పిలిచి గబగబా దానివైపు అడుగు లేసింది.

ఆటో ఎక్కబోతున్న వాసంతిని అతను కంగారుగా అనుసరించాడు. ''నేనూ నీతో వస్తాను వాసంతీ.'' అంటూ ఆటో ఎక్కబోయాడు.

''వద్దు.. రావద్దు... నాకిష్టం లేదు'' ఖచ్చితంగా చెప్పింది.

అతనలా నిశ్చేష్టుడై చూస్తుండగానే ఆటో ఒక్కసారిగా ముందుకు కదలి, మలుపు తిరిగి అతని కళ్లముందు నుంచి కనుమరుగైపోయింది.

★ ★ ★

అస్తమయ సూర్యుడి కెంజాయ కిరణాలు... అరవిరిసిన విరజాజుల్ని సున్నితంగా తాకుతూ మురిసిపోతున్నాయి. అప్పుడే పాదులకు అందిన నీళ్లను ఆనందంగా పీల్చుకున్ని సాయంకాలపు చిరుగాలికి కొమ్మలు హాయిగా తలలూపుతున్నాయి.

మొక్కలకు నీళ్ళు పోస్తూనే, అలవాటు చొప్పున నిమిషానికోసారి గేటు వైపు చూస్తున్నాడు దామోదరం. ''ఈ వేళ ఎందుకో కాస్త లేటైందే... బస్సు దొరకలేదేమో.'' తనలో తనే పదోసారి అనుకున్నాడు.

గేటు ముందు ఆటో దిగిన చప్పుడుకి ''హమ్మయ్య వచ్చేసింది.'' అనుకుంటూ నీళ్ల ట్యూబుని మందార పాదులో వదిలి గేటు వైపు వచ్చాడు.

పాలిపోయిన ముఖంతో, అణచుకుంటున్న దుఃఖంతో లోపలికి వస్తున్న వాసంతిని చూసిన దామోదరంలో ఆదుర్దా కమ్ముకుంది. ఆమె వెనకే కంగారుగా లోపలికి వచ్చాడు. నిస్సత్తువగా సోఫాలో కూలబడ్డ ఆమె వైపు నిశితంగా చూసాడు. ఎప్పుడూ ప్రశాంతతతో అలరించే ఆమె ముఖంలో ఏదో కలవరం స్పష్టంగా కనబడుతోంది.

దామోదరం క్షణం ఆలస్యం చెయ్యకుండా వెళ్లి, ఆమె పక్కనే కూర్చుని అనునయంగా అడిగాడు. ''ఏం జరిగిందమ్మా? అలా వున్నావేం?''

వాసంతి ఆయన వైపు తలెత్తి చూసింది. చెంపల మీదకు దూకాలా? వద్దా? అన్నట్టుగా ఆమె కళ్లనిండా నీళ్ళు.

ఆ కళ్లలో నీటిని చూసి దామోదరం చలించిపోయాడు.

''ఏమైంది తల్లీ... నాతో చెప్పవా?'' అడిగాడు కంగారును అణచుకుంటూ.

వాసంతి వస్తోన్న దుఃఖాన్ని బలవంతాన అణచుకుంది. ఏడవటం ఇష్టం లేని దానిలా కన్నీళ్లకి అతికష్టం మీద ఆనకట్ట వేసింది.

''అతను తిరిగి కనిపించాడు నాన్నా.'' నిర్లిప్తంగా చెప్పింది వాసంతి.

''ఎవరూ? రమేషా?'' నివ్వెరపోతూ అడిగాడాయన.

వాసంతి అవునన్నట్టుగా తలూపింది.

''ఎప్పుడూ...? ఎక్కడ...?''

''ఇందాక నేను ఆఫీసు నుంచి వస్తుంటే, బయటరోడ్డు మీద.''

''ఊ... ఏవంటాడు?''

''పిల్లల్ని చూడాలని ఉందిట. ఇంటికొస్తానన్నాడు''

దామోదరం భారంగా నిట్టూర్చాడు. ''ఇంత కాలానికి అతనికి భార్యాపిల్లలు గుర్తొచ్చారన్నమాట. ఇంతకీ అతని ఉద్దేశ్యం ఏమిటి? తిరిగి కలిసుందామనా?'' కూతురి భావాలను నిశితంగా గమనిస్తూ అడిగాడు.

''అవుననుకుంటా.'' ఎటో చూస్తూ జవాబిచ్చింది వాసంతి.

కొద్ది క్షణాలు మౌనంగా గడిచిపోయాయి. ఇద్దరూ ఎవరి ఆలోచనల్లో వారుండిపోయారు.

''నాన్నా... నిన్నొకటి అడగనా?'' నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ ప్రశ్నించింది వాసంతి.

కూతురు అడిగిన తీరుకు విచలితుడవుతూ ''ఏంటి తల్లీ అది?'' అడిగాడు దామోదరం ఆమె తలని లాలనగా నిమురుతూ.

''చిన్నప్పుడు నాకీ గౌను నచ్చలేదు నాన్నా అంటే మార్చి, నాకు నచ్చిన గౌను తెచ్చేవాడివి. అలాగే నాకీ బొమ్మ బాలేదు నాన్నా అంటే, కొత్త బొమ్మ కొనిపెట్టేవాడివి. నేను పెద్దదాన్ని

అయ్యాక కొనుక్కున్న క త్త చీర ఇంటికొ చ్చాక నచ్చకపోతే దాన్ని ర్చేసి, మరో చీరని తెచ్చుకునేదాన్ని. భ విషయంలో మాత్రం ఆ అవకాశం ఎం కివ్వలేదు నాన్నా?'' కళ్లనీళ్ల పర్య తం అయి పోతూ అడిగింది వాసంతి.


ఆయన సమాధానం చె లేని వాడిలా నిస్సహాయంగా చూసాడు.

''చెప్తునాన్నా. ఆ భా ఈ విషయంలో ఎందు లేదు? ఈ మనిషి చూడు. నా జీవితం అస్తవ్య మయింది. అభాసు లైంది... ముక్కలు చెక లైంది. నా నిండుజీవిత తిరిగి నాకెలా వస్తుం నాన్నా?'' వాసంతి ఒక్క రిగా బావురుమంది.

కూతురి దుఃఖా చూడలేని వాడిలా దామో దరం ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాడు. మరు క్ష ణమే తేరుకుని, ఆమె త మీద చెయ్యి వేసి నిమిరాడ

''వూరుకో తల్లీ. అ తెలిసిన నువ్వేనా ఇలా బే పోవడం? నా బంగారుతల్లి ఎంత ధైర్యం... మరెం స్థైర్యం...! ఉధృతమైన పె గాలికి ఒక ధ్వజస్తంభం నే కూలుతుందా? తీవ్రమై భూకంపం వచ్చినా ఒక మ పర్వతం చలిస్తుందా? బంగారు తల్లి కూడా అంతే. దేనికీ అదరదు, బెదరదు. ఒక్క చిరునవ్వుతో అన్ని టినీ ఎదుర్కొంటుంది.''





వాసంతి తలెత్తి తండ్రి ముఖంలోకి చూసింది. కళ్ళు తుడుచు ని నవ్వింది.

''దట్స్ గుడ్... మా బంగారు వాసంతి ఎప్పుడూ అలా నవ్వు తూనే ఉండాలి.'' కూతురి భుజం తడ్తూ అ న్నాడు దామోదరం.

''నేను నీ కూతుర్ని న్నా. సహనంలో, ధైర్యంలో, ఆత్మవిశ్వాసంలో...! ఇంత మాత్రా నికే తుపానులో చిక్కుకు న్న నావలా అల్లాడి పోను. అయామ్ వాసం . డాటరాఫ్ గ్రేట్ దామోదరం...'' దుఃఖాన్ని మరచిపోయి, చిరు గర్వంతో అందామె!

దామోదరం కూతురి మాటలకి హాయిగా నవ్వాడు.

వాతావరణం కాస్త తేలిక పడడంతో ఆయన అసలు విషయానికొస్తూ-''ఐదేళ్లనాడు ఇంటినీ, ఇల్లాల్నీ, పిల్లల్నీ గాలికొదిలేసి అడ్రస్ లేకుండా వెళ్లిపోయి, తిరిగి ఇన్నాళ్లకి ఏ ఉద్దేశ్యంతో వచ్చాడన్నది పక్కన పెడితే, అసలు మనిషి ఎలా ఉన్నాడు? మార్పు ఏమైనా వచ్చిందా లేదా అన్నది ముఖ్యం...'' వాసంతి భావాలను జాగ్రత్తగా గమనిస్తూ అన్నాడు.

''మార్పా? నాకా మనిషిలో ఎలాంటి మార్పూ కనిపించలేదు నాన్నా, కనీసం పశ్చాత్తాపం కూడా! పశ్చాత్తాపం అంటూ ఉంటే అది చూపులో, మాటల్లో, చేతల్లో ఎక్కడో అక్కడ తప్పక కనబడి తీరుతుంది. అలాంటి ఛాయలేవీ అతనిలో లేవు. తప్పు చేయడం మానవ సహజమైతే, చేసిన తప్పుని తెలుసుకుని పశ్చాత్తాపంతో, ఆ తప్పుని సరిదిద్దుకోవాలనుకోవడం ఒక మనిషి కనీస ధర్మం. ఆ ధర్మం, న్యాయం అతనిలో లేవనుకున్నప్పుడు... నేనేం చెయ్యాలి నాన్నా?'' తనని తను ప్రశ్నించుకుంటున్నట్టుగా అంది వాసంతి.

''అందుకే నిర్ణయాన్ని నీకే వదిలేస్తున్నాను. ఇది నీ జీవితానికీ, నీ మనసుకీ, మనుగడకీ సంబంధించిన ప్రశ్న. ఏ నిర్ణయాన్ని అయినా నువ్వు తీసుకోవడమే బావుంటుంది. నువ్వే లాంటి నిర్ణయం తీసుకున్నా నేను దాన్ని ఆమోదిస్తాను. సమర్థిస్తాను. హర్షిస్తాను...! సరేనా?'' ఆమెలో ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ ఇంజెక్ట్ చేయడానికి ప్రయత్నిస్తూ అన్నాడాయన.

''ఇందులో ఆలోచించడానికీ కొత్తగా నిర్ణయం తీసుకోవడానికీ ఏంవుంది నాన్నా! రేపో మాపో అతను ఇంటికి వస్తాడు. ఏం చెయ్యాలో నేనప్పుడే ఒక నిర్ణయానికి వచ్చేసాను నాన్నా...'' వాసంతి గంభీరంగా అంది.

ఆయన సాలోచనగా కూతురివైపు చూసాడు.

''రేపు అతను ఇంటికి వచ్చినప్పుడు... మాట్లాడాల్సిన విషయాలు కొన్ని వున్నాయి. అవి...'' వాసంతి సీరియస్‌గా చెబుతోంది.

ఆయన శ్రద్ధగా వింటున్నాడు.

★ ★ ★

ఆరోజు ఆదివారం.

విశారద

తీరిగ్గా బూజులు దులుపుతోంది వాసంతి.

తల్లికి సహాయం చేస్తున్న పిల్లలిద్దరూ గేటు తీసుకుని లోపలికి వస్తున్న వ్యక్తిని చూస్తూనే ''అమ్మా! ఎవరో బూచాడు.. లోపలికి వచ్చేస్తున్నాడు.'' అంటూ గట్టిగా అరిచారు.

వాసంతి అనుమానంగా బయటికి తొంగి చూసింది.

అతనే!

నేరుగా ఇంటికే వచ్చేస్తున్నాడు.

కన్నతండ్రి ఓ బూచాడిలా కనిపించాడంటే, ఆ దౌర్భాగ్యం ఈ పిల్లలదా అనిపించుకున్న ఆ తండ్రిదా?

అతను అప్పటికే గుమ్మం ముందుకి వచ్చి నిలబడ్డాడు. ఒకప్పుడు తను ఈ గుమ్మం లోంచే, అతని చిటికెన వేలు పట్టుకుని... కాళ్ల పారాణితో, మధుపర్కాలతో... కళ్లనిండా కోటి కలలతో గుండె నిండా శతకోటి ఆశలతో అతని వెంట నడిచింది.

కానీ...

అతనేం చేసాడు?

తన కలల్ని నిర్దాక్షిణ్యంగా కాలరాసాడు. తన ఆశల పట్టుగూళ్లని నిర్దయగా కూల్చేసాడు. ఇప్పుడీ గుమ్మంలో ఇలా అడుగుపెట్టే అర్హత అతనికి వుందా? ఏ మొహం పెట్టుకుని తన ముందుకు వస్తున్నాడు?

కాలింగ్ బెల్ మోతతో.. తేరుకున్న వాసంతి చప్పున పిల్లల్ని తీసుకుని లోపలికి వెళ్లిపోయింది.

తటపటాయిస్తూనే లోపలికి అడుగుపెట్టిన అతనికి, హాల్లో పేపర్ చదువుతూ కూర్చున్న దామోదరం కనిపించాడు.

''బావున్నారా మావయ్యా' అడిగాడు వినయంగా.

దామోదరం అతనివైపు ఎగాదిగా చూసాడు. కూర్చోమన్నట్టుగా కుర్చీ వైపు చేయి చూపించాడు. తిరిగి పేపర్లో తలదూర్చాడు.

రమేష్ ఉపోద్ఘాతంగా చిన్నగా దగ్గాడు. గొంతు సవరించుకుని తనే మాటలకి ఉపక్రమించాడు.

''మొన్న వాసంతిని ఆఫీసు దగ్గర కలిసాను. తను నాతో సరిగ్గా మాట్లాడలేదు.''

''......''

''కనీసం నేను చెప్పేది వినిపించుకోలేదు''

''......''

''పెద్దవారు, మీరైనా కాస్త నేను చెప్పేది వినండి.''

దామోదరం పేపర్ మడిచి పక్కన పడేసాడు. సీరియస్గా అతని వైపు చూసాడు.

''ఏం చెప్పదలచుకున్నావో చెప్పు.''




''మీరైనా నా మాట వింటున్నందుకు థాంక్స్ మావయ్యా. అప్పుడేదో నాకలా దుర్బుద్ధిపుట్టి అలా చేసాను. అప్పట్లో నాకు సంసారం అంటే విరక్తి కలిగింది. ఆధ్యాత్మికం వైపు మనసు మళ్లింది. గుళ్ళు గోపురాలు, ఆశ్రమాలు, సాధువుల వెంట తిరిగాను. అప్పుడేదో అలా వెళ్లాను కానీ, ఈమధ్య మాటిమాటికీ నాకు వాసంతి, పిల్లలు గుర్తుకొస్తున్నారు. అందుకే వచ్చేసాను. ఇక నేను ఎక్కడికీ వెళ్లను. నా భార్యా పిల్లలతో కలిసి ఉండదలచుకున్నాను. మీరు మీ అమ్మాయికి కాస్త మంచీ చెడు చెబితే...'' అతను నసుగుతూ మాటలాడాడు.

దామోదరం తన కళ్లజోడును ఒకసారి సవరించుకున్నాడు. రెండుక్షణాలు అతన్నే కన్నార్పకుండా చూసాడు.

''చెప్పడం అయిపోయిందా? ఇంకేమైనా వుందా?'' అడిగాడు సూటిగా.

రమేష్ తడబడ్డాడు. గొంతు పెగల్లేదు.

''చెప్పు. ఇంకా ఏమైనా చెప్పాలా?'' తిరిగి ప్రశ్నించాడు దామోదరం, అతన్నే తీవ్రంగా చూస్తూ.

''ఇంకా అంటే... అంటే....'' రమేష్ నీళ్లు నమిలాడు.

''ఊ... ఇప్పుడు నువ్వు నీ భార్యా పిల్లలతో కలిసి ఉంటానంటావు. అంతేనా?'' అతనివైపు గుచ్చి చూస్తూ అడిగాడాయన.

''అవును మావయ్యా. మీరైనా నన్ను అర్థం చేసుకున్నందుకు...'' రమేష్ మహదానందపడిపోతూ అన్నాడు.

''ఆగాగు.. తొందరపడకు. నీ భార్యాపిల్లల్ని నీతో తీసుకెళ్లాలంటే, నువ్వు సంపాదనాపరుడివై, వాళ్లని పోషించగలగాలి. మరి వాళ్లని నువ్వు పోషించగలవా?''

సూటిగా, బాణంలా వచ్చి తగిలిన ప్రశ్నకి రమేష్ ఖంగుతిన్నాడు. సమాధానం చెప్పలేనివాడిలా తెల్లమొహం వేసాడు.

''చెప్పు. పోషించగలనంటే, అన్ని బాధ్యతలూ వహించగలనంటే ఈ క్షణమే వాళ్లని నీ వెంట పంపిస్తాను.''

ఆయన మాటలకి రమేష్ కంగారుపడ్డాడు. మరుక్షణం దాన్ని కప్పిపుచ్చుకున్నాడు.

''అన్నీ తెలిసి కూడా నువ్విలా అంటే ఎలా మావయ్యా? నేను నిన్నే కదా వచ్చాను. ఏదైనా ఉద్యోగమో, వ్యాపారమో చూసుకోవాలి కదా.''

''మంచిది. చూసుకు...కే వచ్చి తీసి కెళ్ళు...''

''మావయ్యా... నువ్వు... తండ్రివేనా? కూతురికి నచ్చచెప్పి, కాపురా...న్ని సరిదిద్దాల్సింది పోయి, నువ్వే ఇలా మా...డితే... ఇక నీ కూతురు బాగుపడనట్లే.'' కసిగా అన్నాడు రమేష్.

''షటప్! నా కూతురి ...రించి మాట్లాడే అర్హత నీకు లేదు. సంసారం ...ద విరక్తి పుట్టిన ప్పుడు సన్యాసుల్లో కలిసిపో..., సన్యాసం మీద మోజు పోయినప్పుడు తిరిగి సంసారివి కావాల నుకోవడం... అంతా నీ ఇ...మేననుకున్నావా? ఉన్నెం పున్నెం ఎరుగని పసివ...ని, భార్యని గాలి కొదిలేసి నీ మానాన నీవు వెళ్ళి...యావే...! చేతి కందిన చోటల్లా అప్పులు చే... నీ దారి నువ్వు చూసుకున్నావే. వాళ్లంతా ఇ...టిమీదకొచ్చిపడ్డ ప్పుడు, నీ భార్య ఎంత అల్ల...పోయిందో నీకు తెలుసా? పిల్లలతో ఒంట...గా ఎన్ని పాట్లు పడిందో నీకు తెలుసా? ...తటి మానసిక క్షోభను అనుభవించిందో నీ... తెలుసా? ఆ వెలి తిని, ఆ శూన్యాన్ని తట్టుకో...డానికి ఆమెకెంత కాలం పట్టిందో నీకు తెలుసా... ఇప్పుడు ఏం ఎర గనట్టు తిరిగి వచ్చావు. బతికే...వారిలేక, నీ పొట్ట నువ్వు పోషించుకునే దిక్కు...లేక, నీ భార్య పం...న చేరాలనుకుంటున్నావు.

...కు సిగ్గుందా? నువ్వసలు మనిషివేనా?'' ఒక ఉప్పెనలా అతని మీద విరుచుకుపడ్డాడు దామోదరం.

...మేష్ మొహం జేవురించింది. తనలో లా...పళ్ళు నూరుకున్నాడు. ఒకలాంటి కసి, కో...ం అతన్ని చుట్టుముట్టగా, మావగారిని మిం...సేలా చూసాడు.

''నీలాంటి తండ్రులుంటే, ఇక కూతుళ్ళ కాపురాలు బాగుపడినట్లే...'' ఆవేశపడిపోతూ అన్నాడతను.

''మంచిమాట అన్నావు నాయనా! నీలాంటి అల్లుడితో కాపురం చెయ్యమని ఏ తండ్రీ తన కూతుర్ని పంపడు. పంపితే అతను తండ్రి కాడు. నీలాంటి అల్లుళ్ళు గాలికొదిలేసినప్పుడు కూతుళ్లని దగ్గరకు తీసుకుని ఆదరించాల్సిన బాధ్యత నాలాంటి తండ్రులకుంది. నాలాంటి తండ్రులు వుంటే ఈ సమాజంలో ఏ ఆడపిల్లా ఆత్మహత్య చేసుకోదు. ఖర్మకొద్దీ నీలాంటి వాడు అల్లుడైతే, ప్రతీ తండ్రీ తన కూతురికి ఒక ఆసరా ఇవ్వాలి. భవిష్యత్తులోకి తొంగిచూడడా నికి ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వాలి. అప్పుడిక ఏ ఆడ పిల్లా బ్రతకడానికి అధైర్యపడకూడదు. నీలాంటి భర్తతో క్షణక్షణం ఛస్తూ బ్రతకదు. పెళ్లంటే ఒక బాధ్యత, ఒక నమ్మకం, ఒక విశ్వాసం... అది మరచిపోయిన భర్తతో ఏ భార్యా కలిసి బ్రతకలేదు. బ్రతకమని ఎవరూ శాసించకూడదు. ఆ కాస్త మనోబలం ఇస్తే ఆమె పర్వతశిఖరంలా స్థిరంగా నిలబడుతుంది. తన బ్రతుకును తాను చక్కదిద్దుకుంటుంది. తన ఇంటిని నిలిపే నిట్రాడవుతుంది. అలాంటి చోట నీకు స్థానం లేదు.''

''ఇంతకీ మీరనేదేవిటి?'' ఆయన మాట లకి అడ్డొస్తూ విసుగ్గా అన్నాడు.

''మూర్ఖుడా! ఇంకా నీకు అర్థం కాలేదా? వెళ్ళు. వెళ్లి మనిషిగా మారడానికి ప్రయ త్నించు. జీవితానికి ఓ దారీ-తెన్నూ ఏర్పర చుకో. అప్పుడాలోచిద్దాం. ఇక నీవు వెళ్ళొచ్చు.'' అక్కడనుంచి లేచి లోపలికి వెళ్లిపో తున్న దామోదరాన్ని చూస్తూ, దిక్కుతోచని వాడిలా, ఆ ఇంటి గడపదాటి బైటికొచ్చాడు రమేష్.

''బాధ్యత మరిచిపోయిన ఒక మనిషికి జరి గాల్సిన సత్కారమే ఇది.'' అంటూ చిరుగాలి ఆనందంగా విరజాజి చెవిలో వూదింది.

★


ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

ముత్యాల సరాలు

## తండ్రి - కొడుకులు

అనగనగా ఒక జ...ందారు. ఆయన కిద్దరు కుమారులు. పెద్దవాడు మంచివాడు. తండ్రి మాట జవదాటడు. చిన్నవాడితోనే చిక్కంతా. దుడుకుమనిషి, దుష్ట సాంగత్యాలు. దురభ్యాసాలు, దుబారా ఖర్చు, చీటికీ మాటికీ తండ్రిని డబ్బులు అడగటమేమిటని నేరుగా తండ్రిని ఆస్తిలో తన భాగం పం...యివ్వమని అడిగాడు. ...తండ్రీ అందుకిష్టపడుకదా! గొడవలు జరిగాక చిన్నకొడుకు వత్తిడికి తండ్రి లొంగిపోయి ఆస్తి పంచిపెట్టాడు. ఇ... మొదటి ప్రహసనం.

రెండవ ప్రహసనా...న్ని పాఠకులు ఊహించుకోవచ్చు. అన్ని దుర్వ్యసనాలూ ఉన్న మన చిన్న జమిందారు కోలికలు గుఱ్ఱాలనెక్కాయి. మద్యపానాలూ, మద...తులూ, జూదాలు, జులాయితనం. యికనేం! కొండలు కరిగిపోవడం ఎంత సేపు! అన్నీ అయిపోయి అడుక్కుతినే స్థితి వచ్చింది. యితగా...డు వెళ్లిన దేశంలో క్షామం వచ్చింది. క్షేమం పోయింది. నిక్షేపంలాంటి బ్రతుకు నికృష్టమైపోయింది. మందలవాళ్లు పందులకు పడవేసే ...ండికోసం పోటీపడాల్సివచ్చింది. అబ్బాయికి అప్పుడు కళ్ళు తెరుచుకున్నాయి. జ్ఞాన జ్యోతి వెలిగింది. "ఛీ, వెధవ బ్రతుకు నా తండ్రి జమీ...ందారు. యిప్పుడు తిరిగి వెళ్లి పనివాడిగా చేర్చుకొమ్మని ప్రాధేయపడతాను."

యిది మూడవ ప్ర...హసనం. ఇంటికి బయలు దేరాడు చింపిరి జుత్తు, చిరుగుపాతలు. యేళ్లతరబడి ఎదురు చూస్తున్న తండ్రి దూరం నుండి నడిచివస్తున్న ...త్రుడిని గుర్తుపట్టాడు. ఎదురు వేళ్లేడు, కన్నీరు మున్నీరుకాగా కౌగలించుకున్నాడు. అనుకోని ఈ ప్రేమకు తల్లడిల్లిన కుర్రాడు తన పశ్చాత్తా...పాన్ని, ముందే సిద్దపరచుకొన్న మాటలలో వ్యక్తం చేశాడు. తండ్రికి గుండె తరుక్కుపోయింది. నూతన వస్త్రాలు ఆభరణాలు, అలంకారా...లు ధరింపచెయ్యమని పనివారికి పురమాయించాడు. చనిపోయిన చిన్నకొడుకు తిరిగి లేచాడని, తప్పిపోయిననాడు మళ్లీ యిల్లు చేరాడని ప్రకటిస్తూ అందరికీ పెద్ద విందు చేశాడు.

ఇది ఒక భావగర్భి...తమైన ఉపమానం. జమిందారు దేవుడు. పెద్దకుమారుడు మంచివారికి సంకేతం, చిన్నవాడు పాపులకు ప్రతీక. ఈ కథలోని ఒక నీతి ఇ...ది. ఎంత పాపం చేసినవాళ్లనైనా, పశ్చాత్తాప పడితే దేవుడు క్షమిస్తాడు. స్వర్గంలో దేవతలతో సహా సర్వులూ సంతోషిస్తారు. ఇలాం...టి నీతులు కోకొల్లలుగా ఉన్న పుస్తకం ఒకటుంది. అందులో యిలాంటి ఉపమాన భోధలు చెప్పిన యేసుక్రీస్తు జీవితగాథ వుంది ఆ...న సమకాలీనులు చేసిన వ్యాఖ్యలు, సద్విమర్శలు,కువిమర్శలు వున్నాయి. ఆయన శిష్యులు చేసిన మహత్కార్యాలు బోధలు ఉన్నాయి. 5...4 పేజీలు. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

ఇదీ అడ్రస్

నిరీక్షణ

పోస్ట్‌బాక్స్ నెం.608 సీతమ్మధార, విశాఖపట్నం - 530 013

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం